ప్రజాశక్తి

మంగళవారం 6 డిసెంబరు 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా





మృత్యు మలుపు

మంచులో కనిపించక ప్రమాదం ● నలుగురు అయ్యప్ప భక్తులు దుర్మరణం

● 18 మందికి గాయాలు ● ముగ్గురు పరిస్థితి విషమం



సంఘటనా ప్రదేశంలో చెల్లాచెదురుగా పడిన మృతదేహాలు; మరణించిన పవన్‌కుమార్, బి.రమేష్, పి.రంగారావు, పి.రమేష్ (పాత చిత్రాలు -పక్కన), తెనాలి ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి జోగి రమేష్ (కింద)

వారంతా అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. దైవదర్శనానికి వెళ్లారు. దీక్ష విరమించి సంతోషంగా ఇంటి దారి పట్టారు. మరికొద్ది గంటల్లో తమ గమ్య స్థానానికి వెళతామనగా, మంచు రూపంలో మృత్యువు వారిని కబళించింది. మంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, ఆస్పుపత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మరణించాడు. 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన బాపట్ల జిల్లా వేమూరు మండలం జంపని శివారు చెరువు మలుపు వద్ద సోమవారం జరిగింది. ఈ ఘటన బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ ఘటనకు సంబంధించి బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ప్రజాశక్తి-వేమూరు (బాపట్ల జిల్లా), బంటుమిల్లి (కృష్ణా), తెనాలి (గుంటూరు)

కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామానికి చెందిన 23 మంది అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. ఈనెల ఒకటిన అంతా కలిసి టాటాఏస్ వాహనంలో విజయవాడ రైల్వేస్టేషన్‌కు వచ్చి శబరిమలై వెళ్లారు. దైవదర్శనం ముగించుకుని, దీక్ష విరమించి నాలుగో తేదీన శబరిమలై నుంచి రైల్లో బయలుదేరారు. సోమవారం ఉదయం తెనాలి రైల్వేస్టేషన్లో దిగారు. ముందుగా మాట్లాడుకున్న ప్రకారం తెనాలి రైల్వేస్టేషన్లో సిద్ధంగా ఉన్న అదే టాటాఏస్ వాహనం ఎక్కి కొద్ది గంటల్లో తమ స్వగ్రామం నీలిపూడి చేరతామన్న ఆనందంలో బయలుదేరారు. అయితే వాహనం బయలుదేరిన పది నిమిషాల్లోనే నలుగురిని మృత్యువు కబళించింది. జంపని శివారు చెరువు మలుపులో మంచు కారణంగా రోడ్డు కనిపించకపోవడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో ఒక్కసారిగా వాహనం రెండు పల్టీలు కొట్టింది. ఏం జరిగిందో తెలుసుకునేలాగానే బొలిశెట్టి పాండు రంగారావు (40), పాశం రమేష్ (55), బుడితి రమేష్ (42) అక్కడికక్కడే మరణించారు. క్షతగాత్రుల హాహాకారాలు విన్న స్థానికులు అక్కడికి చేరుకుని 108 అంబులెన్స్‌లో వారిని తెనాలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుద్దన పవన్‌కుమార్ (25) మరణించాడు. మరో ముగ్గురు పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు తరలించారు. మిగిలిన వారు తెనాలి ప్రభుత్వాస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. గాయపడిన 19 మందిలో నీలిపూడి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యరావు, నాగరాజు, పి.వరుణ్ సంతోష్, పి.కోదండరాం, గోవర్ధన్, ఆంజనేయులు, లాస్య, బొల్లిశెట్టి మావిల్లు, చంటి, రాంబాబు, నాగమణికంఠ, బాలాజీ, బాల పథ్వినాథ్, పి.సాంబశివరావు, పి ఆంజనేయులు, పి వెంకన్న, పి.భరత్ కుమార్, పి.శ్రీనివాసరావు ఉన్నారు. తెనాలి ఆస్పత్రిలో బాధితుల కుటుంబ

(మిగతా 6లో)

ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మీ

25 మందితో ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా జ్యోతి, కమల



మహాసభలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ : ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మీ అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా 5వ మహాసభ స్థానిక ఎం.బి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగింది. ముందుగా యూనియన్ నాయకులు పి.సుబ్బమ్మ యూనియన్ పతాకాన్ని



జ్యోతి, కమల

(మిగతా 6లో)

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

యుటిఎఫ్ ధర్నాల్లో నేతల డిమాండ్

మచిలీపట్నం, విజయవాడల్లో నిరసన

అధికారులకు వినతిపత్రాల సమర్పణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), ఎడ్యుకేషన్ (విజయవాడ) : ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే స్థానాలు చూపాలని, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన మచిలీపట్నం, విజయవాడల్లో ధర్నాలు నిర్వహించారు. యుటిఎఫ్ కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట మెరుపు ధర్నా చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన విజయవాడలోని డిఇఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహిస్తామని చెప్పిన మంత్రి ఇప్పటివరకు బదిలీల షెడ్యూల్ ప్రకటించలేదని విమర్శించారు. బదిలీల్లో ప్లేస్‌మెంట్ ఇస్తామని చెప్పిన అధికారులు నేడు బదిలీల ప్రస్తావన లేకుండా సబ్జెక్టు

(మిగతా 6లో)





మచిలీపట్నం, విజయవాడల్లో నిరసనలు తెలుపుతున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు



కొత్తగా గొల్లపూడి మున్సిపాలిటీ?

జక్కంపూడి, రామరాజ్యనగర్, వైఎస్సార్ పంచాయతీల విలీనం

ప్రతిపాదనలను మున్సిపల్ శాఖకు పంపించిన పంచాయతీరాజ్

పంచాయతీ ఎన్నికలను అడ్డుకునేందుకేనన్న అనుమానాలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఎన్టీఆర్ జిల్లాలో కొత్తగా మరో మున్సిపాల్టీ ఏర్పాటుకానుంది. జిల్లాల పునర్విభజనకు ముందు ఉమ్మడి కష్ణాలో కొండపల్లి మున్సిపాల్టీ ఏర్పాటవ్వగా, తాజాగా గొల్లపూడి మున్సిపాల్టీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జిల్లాలోని అతి పెద్ద అసెంబ్లీ నియోజకవర్గాలలో కీలకమైన మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో కొండపల్లి మున్సిపాల్టీ ఉండగా, రెండో మున్సిపాల్టీ గొల్లపూడి ఏర్పాటుకానుంది. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి, రామరాజ్యనగర్, వైఎస్సార్, జక్కంపూడి గ్రామ పంచాయతీలతో కలిపి ఈ మున్సిపాల్టీని ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు ముందుగానే గొల్లపూడి, జక్కంపూడి పంచాయతీలను విభజించి నాలుగు పంచాయతీలను ఏర్పాటు చేశారు. అయితే, నేటి వరకు ఆ నాలుగు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండానే మున్సిపాల్టీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మైలవరం ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్,

(మిగతా 6లో)

వైద్యుల బృందం పర్యటన

ప్రజాశక్తి-ఎ.కొండూరు: కిడ్నీ వ్యాధితో కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన దాసరి కష్ణకుమారి సోమవారం మృతిచెందడంతో దీప్లా నగర్ తండాలో సోమవారం సిద్ధార్థ వైద్య కళాశాలకు చెందిన వైద్యుల బృందంతో పాటు ఏ కొండూరు వైద్య అధికారులు సిబ్బంది పర్యటించారు. వీరు తండాలో కిడ్నీ వ్యాధితో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి వ్యాధితో ఉన్న వారిని వారి ఆరోగ్య స్థితిగతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహారపు అలవాట్లు గురించి రోగులకు వివరించారు. త్వరలోనే అన్ని గిరిజన తండాల్లో పర్యటించి తండాల్లో ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎ.కొండూరు పీహెచ్‌సీ డాక్టర్ ఆర్.దివిజా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ వైద్య కళాశాల డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు, డాక్టర్ పి.మాధవి, ఎన్టీఆర్ జిల్లా నోడల్ అధికారి మాధవి, సూపర్వైజర్ మురళి పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం : రక్షణనిధి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: గ్రామాల్లో, గిరిజన తండాల్లో అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. సోమవారం మండలంలోని కుమ్మరికుంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ సందర్భంగా పలువురు పక్కా గృహాలు, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లవూరి గీతామహాలక్ష్మి , ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, జడ్పిటిసి భూక్య గనియ, వజ్రాల బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు సోమవారం పరిశీలించారు. సచివాలయం-2కు మంజూరైన నిధులతో వసంత కాలని, గొట్టుముక్కల రోడ్డు, హనుమాన్ పేటలో సిసి రోడ్డు, కల్వర్టు పనులు జరుగుతున్నాయి. కంచికచర్ల మండల పరిషత్ నిధులతో డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అలాగే కంచికచర్లలో ఐదు అంగన్వాడీ భవనాల నిర్మాణంలో ఉన్నాయి. సోమవారం ఆయన ఈ అభివద్ధి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యంపిపి షేక్ మలక్ బషీర్, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్‌బాబు, కార్యదర్శి కనగాల రవికుమార్, నాయకులు వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పిరెడ్డి మృతికి సంతాపం

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దుర్గంపూడి అప్పిరెడ్డి గుండెపోటుతో సోమవారం మరణించారు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టిడిపి నాయకులు కాపా రాంబాబు సంతాపం తెలిపారు.

ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలంలోని పల్లగిరి గ్రామంలో సువర్చల ఆంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ దేవాలయాల అభివద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. అనంతరం లింగాలపాడు గ్రామంలో సర్పంచ్ బొల్లినేని పద్మజ, శ్రీనివాసరావు దంపతుల సొంత నిధులు రూ.2 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిఎస్ఐ చర్చి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, గ్రామ సర్పంచ్ రవికిరణ్ రెడ్డి, జడ్పిటిసి గాదెల బాబు, పారుపల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు నాలుగు అర్జీలు

ప్రజాశక్తి-గంపలగూడెం: సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో నాలుగు అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ వైపిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎంఈఓ బి.సోమశేఖర్‌నాయక్, ఏవో బి.సాయిశ్రీ పాల్గొన్నారు.

ప్రపంచ నేలల దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం వద్ద సోమవారం ప్రపంచ నేలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు, విద్యార్థులకు నేలల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ఐ.వెంకట్‌రెడ్డి, డాక్టర్ ఎన్.రాజశేఖర్, డాక్టర్ టి.జస్వంత్‌రెడ్డి, డాక్టర్ కె లక్ష్మీకళ తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా కోరుతూ ధర్నా

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని పొక్కునూరు గ్రామంలో సుమారు 138 మంది రైతులు గత సంవత్సరం సాగు చేసిన పత్తి, మిరప పంటలు వర్షాలకు నీటమునిగి దెబ్బతింది. ప్రభుత్వం ఉచిత పంటల బీమాను వర్తింపజేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్లో కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి చనమోలు సైదులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పూర్తిస్థాయిలో పంటల బీమాను వర్తింప చేయడంలో విఫలమైందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, ఎస్.కె కాశీం, నల్లమేకల సదాశివరావు, మర్రి వెంకటేశ్వర్లు, మర్రి లక్ష్మణరావు, జెట్టి గంగయ్య, పెరుగు వెంకటేశ్వరరావు, నల్లమేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో సోమవారం రైతు భరోసా కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్మవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ కనీసం మద్దతు ధర పొందాలన్నారు. రైతుల కచ్చితంగా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, గ్రామ సర్పంచ్ పానుగంటి లక్ష్మి త్రివేణి, గోపాలకష్ణ సొసైటీ అధ్యక్షులు కోలపల్లి వెంకటేశ్వరరావు, అగ్రికల్చర్ ఏడి సౌజన్య, ఆర్‌బికె చైర్మన్ రవి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

బలుసుపాడులోని జగనన్న కాలనీలో సోమవారం 912 ప్లాట్లకు విద్యుత్ ఏర్పాటు పనులకు సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ త్వరలో ప్రతి ఇంటికి విద్యుత్ అందేలా పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), ఎలక్ట్రికల్ డిఈ శ్రీనివాసరావు, ఏఈఈ బాలాజీ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో బిసిలకు అన్యాయం : టిడిపి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలను చిన్నచూపు చూస్తూ వారికి తీరని అన్యాయం చేస్తుందని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కందిమళ్ల శేషగిరిరావు, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవదత్ విమర్శించారు. బీసీలకు న్యాయం చేయాలని కోరుతూ తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతకుముందు టిడిపి నాయకులు మండలంలోని రేపూడి గ్రామంలో గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బెజవాడ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్, తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి బీసీలు విశ్రమించేదిలేదని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. ఇదేం ఖర్మ బీసీలకు అనే నినాదంతో కంచికచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కంచే రమేష్, గొట్టుముక్కల సర్పంచ్ రాజ్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షుడు వేమా వెంకటరావు, గూడవల్లి గణేష్, షేక్ బాజి ఖాన్, పరాల శ్రీనివాసరావు, వల్లెపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** రాష్ట్రంలో గత మూడున్నర సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతున్నట్లు టిడిపి



గంపలగూడెంలో...

మండల అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి అన్నారు. బిసిలకు న్యాయం చేయాలని తాసిల్దార్ జి.బాలకృష్ణారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, ఆంజనేయులు, పంది వెంకటరామయ్య, యాసారపు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఇదేం ఖర్మ మన బిసిలకు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా ఆర్థికగా, సామాజికంగా, రాజకీయంగా బిసిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేకా వెంకటేశ్వర్లు, కన్నేబోయిన రామలక్ష్మి, కర్రి చిన్న, పెరం సైదేశ్వరరావు, సయ్యద్ అన్సర్, వల్లెపు శివరాం, సంగెపు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నాయకులు వెంకట రమణ మృతి

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు త్రిపురాన వెంకటరమణ (49) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. అతనికి



భార్య, ఇద్దరు కుమారులున్నారు. వెంకటరమణ భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి (సిఐటియు) కె దుర్గారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు రూబెన్ కుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ ఏరియా కార్యదర్శి పైడి రాజు, నాయకులు చిన్నారావు, అనిల్, గోపి, సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు సందర్శించి నివాళులర్పించారు. బస్‌స్టేషన్ పరిధిలో యూనియన్ అభివృద్ధికి, ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే వారని, వెంకటరమణ మృతి యూనియన్‌కు తీవ్ర నష్టమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-వీరులపాడు: పౌండ్రీలో వెల్డింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై కార్మికుడు మతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం కంచికచర్ల లో జరిగింది. పోలీసుల కథనం మేరకు వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి షేక్ బాబావలి (22) స్థానిక జుజ్జూరు రోడ్డు లో అన్నపూర్ణ ఇంజనీరింగ్ వర్క్స్ పౌండ్రీ లో వెల్డర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం వెల్డింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్ గురయ్యాడు. దీంతో యువకుడు అక్కడికక్కడే మతిచెందాడు.విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంటపాలెంకు చెందిన, గింజుపల్లి డేవిడ్ రాజు (32) అనే వ్యక్తి కుటుంబ కలహాల వలన భార్యతో విడిపోవడం వలన మనస్తాపం చెంది ఆదివారం రాత్రి పట్టణ సమీపంలోని విజయవాడ- హైదరాబాద్ 65 వ జాతీయ రహదారి పక్కన గల ప్లాట్లలోకి వెళ్లి పురుగుల మందు తాగి బంధువులకు ఫోన్ చేసి చెప్పగా బంధువులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా డేవిడ్ రాజు సోమవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మతి చెందాడు. మతిపై జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

53వ డివిజన్లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-వన్‌టౌన్: 53వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం డివిజన్ అధ్యక్షుడు రావూరి సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ బూర కనకారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కార్యాలయ కార్యదర్శి పెనిపల్లి రాధాకష్ణ, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు ఎమ్ఎస్ బేగ్ 162, 163, 164 బూత్‌ల యూనిట్ ఇన్‌ఛార్జిలు కపిలవాయి హరనాథ్, షేక్ ఇమ్రాన్‌లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి సమస్యల్ని సేకరించారు. సామాన్యులకు అండగా టిడిపి చేపట్టిన ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు మరుపిళ్ల తిరుమలేష్, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి గూడెల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బిసి సభకు తరలిరండి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: జయహో బీసీ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి బిసిలు భారీఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బుద్దా నాగేశ్వరరావు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ నామినేటెడ్ పదవులలో సైతం బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి బీసీలకు అన్ని విధాలుగా సిఎం అండగా నిలుస్తున్నారన్నారు.

ఎల్‌బిఆర్‌సి విద్యార్థులకు కాంస్య పతకాలు

ప్రజాశక్తి-మైలవరం: జెఎన్‌టియుకె అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలలో స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు నాలుగు కాంస్య పతకాలు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు సోమవారం తెలిపారు. ఈనెల 2 3 తేదీల్లో జేఎన్టీయూకే సెంట్రల్ జోన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ తూర్పుగోదావరి జిల్లాలో జరిగాయన్నారు. 400 రిలే పోటీల్లో తమ విద్యార్థులు బి తిరుపతి నాయక్ ధర్మతేజ ఎస్ కె కాలేయం యశ్వంత్ లో కాంస్య పతకాలు సాధించారన్నారు. అలాగే ఆల్ ఇండియా మహిళా వాలీబాల్ సెలక్షన్‌కు ఎల్‌బిఆర్‌సి విద్యార్థిని పుష్ప లావణ్య ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.


సమస్యలు పరిష్కరించాలని

మధ్యాహ్న భోజన నిర్వాహకుల ధర్నా



గుడివాడలో...


గుడ్లవల్లేరులో...


మోపిదేవిలో...

ప్రజాశక్తి-గుడివాడ : ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని పట్టణ ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి కోరారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు అనుబంధం గుడివాడ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ అధికారులు కార్మికులు చేసిన వంటలు బాగున్నాయా లేదా అని చూస్తున్నారు కానీ కార్మికులకు వేతనాలు సరిపోతాయా లేదా అని అడగకపోవడం శోచనీయమన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు అనేక సమస్యలు ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తమ సమస్యల విషయమై ఇంచార్జ్ ఎంఈఓ బిఎస్‌సి శేఖర్ సింగ్ కి మెమోరాండం అందజేశారు. సిఐటియు నాయకులు రజిని, కార్మికులు లతా దేవి, లూర్దు మేరీ , శకుంతల, నారాయణమ్మ , కనక సత్యనారాయణ, బి రజిని, వి దుర్గా, జి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం సూపరింటెంట్ అనిల్ కుమార్ కు మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సిఐటియు మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, కార్మికుల వేతనాలు ప్రతినెల 5వ తేదీన చెల్లించాలని కోరారు, పెరుగుతున్న నిత్యవసర సరుకులధరల కనుగుణంగా మెనూ రేటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల అధ్యక్షురాలు మద్దాల నాగరాణి, నాయకులు గేస్ పద్మ, ఉప్పల వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మొవ్వ మండల ఎంఈఓ కార్యాలయంలో కార్మికులు, యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. యూనియన్ మండల కార్యదర్శి సిహెచ్ చిన్ని పి.విజయలక్ష్మి జే.పద్మ జి.అరుణ అంకమ్మ. జెహెదా మరియు సిఐటియు పామర్రు డివిజన్ కార్యదర్శి ఓ గంగాధర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలంలోని మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి ఉప్పలపాటి అనూష అన్నారు. ఈసందర్భంగా సోమ మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీ సమాధానం కె వెంకట లక్ష్మి మమత ఉదయ కుమారి లత జె విజయ విజయ కే వీరమ్మ సుందరమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండల పరిధిలోని మధ్యాహ్నం భోజన పథకం నిర్వహిస్తున్న వంట ఏజెన్సీ మహిళలు తమ సమస్యలపై సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో విధి నిర్వహణలో ఉన్న నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆరేవరపుసుబ్బలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ ,టి నాగ దివ్య, టి అరుణ, మోపిదేవి భాగ్యలక్ష్మి, మోపిదేవి సరస్వతి, ఉప్పాల శైలజ,డి ఆదిమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు మండల మిడ్ డే మిల్స్ కార్మికుల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఎంఈఓ సుబ్రహ్మణ్యానికి మెమొరండం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బివి శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎండి బహిలీ సాహెబ్, మధ్యాహ్న భోజన పథకం జిల్లా కోశాధికారి పి రమాదేవి, జక్కుల పుష్పజ్యోతి, కే రోజా, జి అరుణకుమారి, నదియా, బ్రహ్మవతి పాల్గొన్నారు.


మొవ్వలో...


పెదపారుపూడిలో...



ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-పెనమలూరు : పోరంకిలోని బిజెఆర్ నగర్‌లో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి పుసులూరి పాతాళలక్ష్మి మాట్లాడుతూ 3 నుండి 10వ తరగతి వరకు ప్రతిరోజు సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తాడిగడప, యనమలకుదురులో కూడా ఇదే విధంగా ట్యూషన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ముదుగు సుజాత, తరిగొప్పల లావణ్య పాల్గొన్నారు.

ప్రపంచ నేల పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-పెనమలూరు : మన నేలను మనమే పరిరక్షించుకోవాలని ధనేకుల కళాశాల ప్రిన్సిపల్ కడియాల రవి అన్నారు. ప్రపంచ నేల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విజయవాడ ఐషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవి మాట్లాడుతూ సంపన్నమైన నేల లేకుండా జీవ వైవిధ్యానికి అవకాశం లేదన్నారు. నేల, మట్టి గొప్ప తపనాన్ని విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి భవాని ప్రసాద్, డైరెక్టర్, రవి ప్రసాద్, ఐషా ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు పింఛను అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : పట్టణ కళాకారుల సంఘం అధ్వర్యంలో పదిమంది పేద కళాకారులకు రూ.1000 చొప్పున పింఛనలు అందిచడం అభినందనీయమని సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య, అధ్యక్షులు కొడాలి రాజులు అన్నారు. సోమవారం స్థానిక నీలామమల్ రోడ్డులోని పట్టణ కాళాకారుల సంఘం కార్యాలయం వద్ద ప్రతి నెల పది మంది పేద కళాకారులకు పలువురు దాతల అందించిన అర్థిక సహయాన్ని అందజేశారు. బి.విజయరాణి, ఎస్.కోటేశ్వరి, కె.వి దుర్గారావు, రవి, చాత్రాయి రాజు, సలాది మల్లికార్జునరావు, పోలుకొండ నాగుల్, పి.సునీల్, బి.కష్ణ బూరుగుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం సర్కిల్ పరిధిలో పని చేస్తున్న సేల్స్ మేన్స్, సూపరవైజర్లు సోమవారం స్థానిక కోనేరు సెంటర్ కూడలిలో కతజ్ఞతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, శాసనసభ్యులు పేర్ని నానిలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సూపరవైజర్లు, సేల్స్ మేన్స్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఉద్యోగులు స్థానిక శాసన సభ్యులు కార్యాలయంలో సోమవారం సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషకం చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ ఇంఛార్జి మేచినేని వెంకట సత్యనారాయణ, స్థానిక షాప్ సూపర్వ్యజర్లు సి.హెచ్.నాగ సూర్యం, డి. విజయ్ రామ్,టి.నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నుంచి రాజ్యాంగాన్ని రక్షించాలని నిరసన



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దేశాన్ని పాలిస్తున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నుండి భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని, రక్షణ కోసం లౌకిక వాదులు నడుంబిగించాలని కోరుతూ సోమవారం గుడ్లవల్లేరు వార్పు రోడ్డులో, కవుతరం కాశీగూడెం సెంటర్‌లలో ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లౌకిక పరిరక్షణ వేదిక గుడ్లవల్లేరు మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 6 వ తేదీ విజయవాడలో జరిగే భారీ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కోశాధికారి రావాడ గోపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయం కోసం ప్రజలను లౌకిక వాదులను, సమీకరించి పొరాడదామన్నారు. అంబేత్కర్ యూత్ కవుతరం నాయకులు బండి కిరణ్, పెయింటింగ్ యూనియన్ నాయకులు పుల్లెలుగుల కోటేశ్వరరావు, దార్ల చిన్ని, ప్లంబర్స్ యూనియన్ కార్యదర్శి ఆల్లంగి రామకష్ణ అశోక్, అరవింద్, కవుతరం గ్రామ నాయకులు మేకల అభిషేక్, ఉయ్యూరు, అమ్మాజీ, ఉష, ప్రకాశరావు, ధనలక్ష్మి, వెంకటేస్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేయాలి : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజులలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని మండలాలలో గల లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని వరి కోత కోసే రైతులు ఈ నెల పదో తారీకు వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు వారి పరిదిలో గల రైతులకు టాం టాం ద్వారా తగు సూచనలను చేయాలని అదేశించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : మానవునికున్న అవయవాల్లో కన్ను అత్యంత ప్రధానమైనదని, అటువంటి కన్ను పట్ల అశ్రద్ధ వహించవద్దని ప్రముఖ పారిశ్రామికవేత్త, బొమ్ము లూరు దీపక్ నెక్స్ జెన్ ఎండి అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం తన స్వగ్రామమైన జాలిపూడి గ్రామంలో అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అడుసుమిల్లి చైతన్య వాసు (మున్న) తదితరులు పాల్గొన్నారు.

జయహో బిసి మహాసభను విజయవంతం చేయాలి


ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 7వ తేదీన విజయవాడలో జరిగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహెూ బీసీ మహాసభను విజయవంతం చేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద బీసీ మహాసభకు సంబంధించి నియోజకవర్గ బీసీ నాయకులతో అభిమానుల సమక్షంలో సన్నాహక సభను ఏర్పాటు చేశారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్పర్సన్ నియోజకవర్గం పరిశీలకు రాలు శ్రీలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, కోడూరు జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సక్రమంగా సేవలందించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-ఉంగుటూరు : రోగులకు సక్రమంగా సేవలు అందించడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు కృషి చేయాలని ఉంగుటూరు ఎంపీపీ సరోజిని అన్నారు. ఆత్కూరు గ్రామ సచివాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి. సరోజినీ అధ్యక్షతన డెవలప్మెంట్స్ వర్క్స్ మీద మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పిహెచ్‌సి డాక్టర్ బి మోహన్ రెడ్డి, ఎంపీడీవో శేషగిరిరావు, ఆఫీస్ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ సాయిబాబా పాల్గొన్నారు

వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహకారంతో చల్లపల్లికి చెందిన వికలాంగ విద్యార్థి ఆరిగ నవీన్ కుమార్, మధుమేహ బాధిత వద్దుడు వక్కలగడ్డ కు చెందిన పోలియో యువకుడు పూల నాగేంద్ర బాబుకు సోమవారం తహసీల్దార్ కే. గోపాలకష్ణ ఎంపీడీవో కేవీ సుబ్బారావు వీల్‌చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి స్వితిన్ రాస్, వైసీపీ మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధనరావు, వక్కలగడ్డ సర్పంచ్ ఉమా పాల్గొన్నారు



వసతి, విద్యా దీవెన విడుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి-తిరువూరు: పెండింగ్‌లో ఉన్న విద్య దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవో నెం.77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం తిరువూరు ఆర్డీవో కార్యా లయం ముందు ధర్నా చేశారు. ఈసం దర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటినుంచి డిగ్రీ, ఇంజినీరింగ్ ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఇవాల్సిన స్కాలర్ షిప్ బకాయిలు నేటికీ విడుదల చేయకపోవడం బాధా కరమన్నారు. దీనితో విద్యార్థులు అనే క ఇబ్బందులు పడుతున్నారని, అప్పు చేసి కాలేజికి ఫీజు కట్టవలసి వస్తుంద ని, ఫీజులు కట్టలేని విద్యార్థులు చదు వుకు దూరమవుతున్నారని ఆయన అవేదేన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభు త్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వసతి, విద్య దీవెన్ల, స్కాలర్ షిప్స్ బకాయిలను విడుదల చేయాలని ఆయన



డిమాండ్ చేశారు. జీవో నెం.77 ప్రభుత్వం తీసుకువచ్చి ప్రైవేట్, ఎయిడెడ్ కాలేజీల్లో చదివే పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీ యింబర్స్మెంట్ నిలుపుదల చేయటం వలన రాష్ట్రంలో పీజీ అడ్మిషన్ సగా నికి పైగా పడిపోయాయని, పై చదువు లు చదవాలనుకునే పేద విద్యార్థుల కలను ఈప్రభుత్వం పాతర వేసింద న్నారు. దీనివలన భవిష్యత్తులో టీచర్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆందో ళన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి జీఓ నెం 77 రద్దు చేసి పేద విద్యార్థులు పీజీ చదవటానికి స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ ఇవ్వా లని ప్రభుత్వాన్ని వెంకటే శ్వరరావు డిమాండ్ చేశారు. అనంత రం ఆర్డీవో ప్రసన్నలక్ష్మికి వినతిపత్రం అందజేశా రు. ఈకార్యక్రమంలో సిఐటియు మం డల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ తిరువూరు మండలం కార్య దర్శి నాగేంద్ర, బాబు, గర్ల్స్ కన్వీనర్ వెంకటలక్ష్మి, తతితరులు పాల్గొన్నారు.



పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు పాలశీతల కేంద్రం పరిధిలోని 200 పాల ఉత్పత్తి సహకార సంఘాలకు 2022-2023 ఆర్థిక సంవత్సరానికి రెండవ విడతగా (ఆగ ష్టు నుండి నవంబర్ వరకు) రూ. రెండు కోట్లు బోనస్‌ను కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పంపిణీ చేశారు. పాల శీతల కేంద్రంలో సోమవారం పాల ఉత్పత్తి సహకార సం ఘాలకు, ఎంపిఎల సమావేశం జరిగింది. ఈసందర్భంగా చైర్మన్ మా ట్లాడుతూ 10 శాతం వెన్న ఉన్న లీట రు పాలకు 70 రూపాయలు చెల్లించేది కృష్ణా మిల్క్ యూనియన్ మాత్రమేన న్నారు. సంవత్సరానికి మూడు దాఫా లుగా నాలుగు నెలలకు ఒకసారి 15 శాతం ధర వ్యత్యాసంతో బోనస్ ఇస్తు న్నామని చెప్పారు. పశువైద్యాసేవలు కూడా అందిస్తూ రైతుల మన్ననలు పొందుతున్నామని పేర్కొన్నారు. పాల ఫ్యాక్టరీ సందర్శన ద్వారా రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించి సాంకేతిక, సంక్షేమ పథకాలు గురుంచి వివరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరక్టర్ కొల్లి ఈశ్వర బాబు, జిల్లా బోర్డు డైరెక్టర్స్ బొట్టు రామచంద్రరావు, బోయపాటి సుశీల, ట్రస్ట్ సభ్యులు ఎం.విజయలక్ష్మీ, పి.సత్యనారాయణ, జిఎం.జి.అనిల్ కుమార్, తిరువూరు మేనేజర్ మూర్తి పాల్గొన్నారు.

తన భూమిలోకి రానివ్వడంలేదని మహిళ ఫిర్యాదు

ప్రజాశక్తి-తిరువూరు: తాను సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూమిలోకి రాన్వికుండా అడ్డుపడుతున్న భూస్వామి పై చర్య తీసుకొని



న్యాయం చేయాలని దళిత మహిళ సిపిఎం నాయకులతో కలిసి సోమవారం తహశీల్దార్ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికిచెందిన పుట్టా మంగమ్మ ఆర్ఎస్ నెంబర్ 102లో 1.10 ఎకరం ప్రభుత్వం భూమిని 2007 నుండి సాగుచేసుకుంటుంది. పంట సరిగా పండకపోవటంతో జామాయిల్ మొక్కలు నాటింది. అప్పటి నుండి సరిహద్దున భూమి ఉన్న రిటైర్డ్ పారెస్ట్ అధికారి, ఈభూమలో నీకు హక్కులేదు, డొంక పోరంబోకు భూమని, తనను బెదిరించి జామాయిల్ మొక్కలను నరికేయించాడని, ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు అనే కసార్లు పిర్యాదు చేసినా నేటి వరకు పట్టించుకోవటంలేదని ఆమె తహశీల్దా ర్ కు మొరపె ట్టుకుంది. మీరైనా విచార ణ చేయించి న్యాయం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, ఎం. ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండల బిల్డింగ్ వర్కరు యూనియన్ నూతన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.



అధ్యక్షులుగా తురకా రామస్వామి, అధ్యక్షులుగా తురకా రామస్వామి ,గౌరవ అధ్యక్షులుగా షేక్ పితాన్ మేస్త్రి, గౌరవ సలహాదారుఖా బి. సీతారామయ్య, ఉపాదక్షులు ఆకుల పెద్దరామయ్య, దామర్ల పోతురాజు, జాయింట్ కార్యదర్శిగా దామాల మైనర్ బాబు, కోశాధికారిగా షెక్ బడేమియ, యూనియన్ లీగల్ అడ్వైసర్ అమర్ షేక్ కరీముల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అంగన్‌వాడీ సెంటర్ సందర్శన

ప్రజాశక్తి-కంచికచర్ల: పేరకలపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్‌ను గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక సోమవారం సందర్శించారు. గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడి సెంటర్‌లో విద్యార్థులకు వండి పెడుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు మరియు జాగ్రత్తలు వివరించారు. విద్యార్థులు తల్లులకు పిల్లలను సెంటర్‌కు క్రమం తప్పకుండా పంపించాలని పరిశుభ్రంగా పంపించాలని సూచించారు.

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి



ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈనెల 15, 16 తేదీలలో జరగనున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి ఇ.వి. నారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం వన్‌టౌన్ తారాపేట ఏరియాలో ముఠా వర్కర్స్‌తో జనరల్ బాడీ సమావేశం జరిగింది. 15వ తేదీ ఉదయం 10 గంటలకు పంజా సెంటర్ నుండి కార్మిక ప్రదర్శనలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఇ.వి. నారాయణ, బోయి సత్యబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకట్రావు, ఇ.వి. నారాయణ, ఉపాధ్యక్షులు బి. సత్యబాబు, యూనియన్ నాయకులు వీర్రాజు, రమణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోవాలని ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని పరిటాల గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని మతి చెందిన 6 పాడిగేదలను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం పరిశీలించారు. గేదెల పెంపకందారునితో మాట్లాడారు. ఈ సందర్భంగా పాడి పశువులను మేపుకుంటూ - పాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తూన్న రైతు ఒకేసారి ఆరు పాడి గేదలు మతి చెందడంతో సదరు గేదెల పెంపకందారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మార్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




భూ కాలుష్యాన్ని నియంత్రించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: భూమిపై పెరిగిపోతున్న కాలుష్యాలను నియంత్రించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహాభాష తెలిపారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల మరియు ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ప్రాంగణంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త ఎస్ మహాభాష మాట్లాడుతూ నేల కాలుష్యం పెరిగితే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. వ్యవసాయంలో రసాయన పురుగుమందులు వినియోగం తగ్గించాలన్నారు. విషతుల్యమైన రసాయనాలు కూరగాయలు పండ్లు మానవ ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని అన్నారు. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని నేల కాలుష్యాన్ని నియంత్రించాలని అన్నారు. సేంద్రియ వ్యవసాయం జరిగే విధంగా రైతులకు ప్రోత్సాహన్ని అందించాలన్నారు. రైతులలో అవగాహన కోసం ప్రత్యేక శిబిరాలు ని ర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ వాలంటీర్లు ఎం గోపి ఎస్ వెంకటేశ్వర్లు నారాయణ రామకృష్ణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జాఫర్ సాదిక్ మస్తాన్‌వలీ నాగుల్‌మీరా అధ్యాపకులు బందగి బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం బిటెక్ మొదటి సంవత్సవరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ, మోడర్న్ దుస్తుల్లో పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. ఈ సందర్భంగా వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కొందరు మిమిక్రీతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీటెక్ ఇయర్ విద్యార్థులు సాంకేతిక అంశాల్లో సీనియర్ విద్యార్థుల నుంచి సలహాలు తీసుకోవాలని, వారితో స్నేహభావంతో మెలగాలని కోరారు. ఈ సంవత్సరం బిటెక్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు వారి కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. వారు తమ బలహీనతలపై కాకుండా వారి బలాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈసీఈ హెచ్‌ఓడి డాక్టర్ ఎ.రవి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ పి.లక్ష్మణ్‌స్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పతంజలి శాస్త్రి, ఎ.రవి, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





'మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి'

ప్రజాశక్తి-భవానీపురం: మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు. సోమవారం ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి మహాత్మాగాంధీ, అంబేద్కర్ వంటి మహనీయుల పేర్లు పెట్టి వారిద్దరి శిలావిగ్రహాలు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా మహిళా న్యాయమూర్తికి అవకాశం రాకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీకి, ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి, కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి బోను జయమ్మ, గాంధీ ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఆర్.శివరంజని, రాష్ట్ర అధ్యక్షురాలు బాపతి భారతి తదితరులు పాల్గొన్నారు.



మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటిన్‌ను టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, బిసి మైనార్టీ నాయకులు నాగుల్ మీరా తెలిపారు. సోమవారం మొబైల్ అన్న క్యాంటీన్ 37వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ది విజయవాడ హోల్‌సేల్ పూల మార్కెట్ ప్రెసిడెంట్ గుండు అశోక్‌కుమార్, ది రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ సెక్రెటరీ బొడ్డేటి ధర్మారావు, యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

'టిడ్కో' లబ్ధిదారులకు రుణాల మంజూరు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

నవరత్నాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గహాలు అందించే కార్యక్రమంలో నిర్మించిన టిడ్కో గహాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి, లబ్ధిదారులకు ఆ ఇళ్ల త్వరితగతిన కేటాయించాలని అధికారులను కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో ఆయన పలువురు బ్యాంకు మేనేజర్లతో, కో- ఆర్డినేటర్లతో టిడ్కో గహాల కేటాయింపు ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో గుడివాడలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గహాలను అందించే మహత్తర కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో రుణాల మంజూరు వేగవంతం కావాలన్నారు. 365, 430, చదరపు అడుగుల గహాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. 300 చదరపు అడుగుల గహాలకు నేరుగా 1 రూపాయి చొప్పున రిజిస్ట్రేషన్ తో ఇల్లు మంజూరుఅవుతుందన్నారు. బ్యాంకులలో రుణాలు తిరస్కరింపునకు గురైన వారి వివరాలు సేకరించి తిరిగి రుణాలు మంజూరు చేసేందుకు కషి చేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో మెప్మా పిడి విశాలాక్షి , జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు , లీడ్ బ్యాంకు మేనేజర్ సాయిరాం తదితర అధికారులు పాల్గొన్నారు.



పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెడన

పెడన పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఈనెల ఏడవ నుండి 17 తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పెడన మార్కెట్ యార్డ్‌లో శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్స కార్యక్రమం పోస్టర్ ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గరికపాటి చారుమతి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి కాజా వైసిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్ కౌన్సిలర్లు బల్ల గంగయ్య,మెట్ల గోపి పాల్గొన్నారు.



కొనసాగుతున్న విమానాశ్రయ నిర్వాసితుల నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : విమానాశ్రయ నిర్వాసితుల్లో అధిక శాతం మంది దళితులు ఉన్నారని, వారి సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం పట్ల దళితులకు ఇదేం కర్మ అంటూ సోమవారం కూడా దావాజీగూడెంలో నిరసన కొనసాగించారు. పోరాట కమిటీ నాయకులు తంబి మాట్లాడుతూ.. వీళ్ళ గడిచిపోతున్న మా గోడు ఈ పాలకులకు పట్టడం లేదని మండిపడ్డారు. ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో ఉంటున్న వారి దుస్థితి ఎవరికి చెప్పాలో తెలియడం లేదన్నారు. తక్షణమే ఆ కుటుంబాలకు బకాయి పడిన మూడు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో మౌలిక వసతులు కల్పించి పక్క ఇల్లు కట్టించి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని తిరువీధి యేసు రత్నం విన్నవించారు. అనంతరం వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

జిఒ 2ను విరమించుకోవాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్

బోయ, బెంతో ఒరియా కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఓ నంబర్ 2ను వెంటనే ఉపసంహరించు కోవాలని గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు. తొలుత బస్టాండ్ సెంటర్ నుండి కలక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యానాది మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా విజయబాబు, సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు.రామచంద్రయ్య లు మాట్లాడుతూ ఇప్పటికే 35 లక్షలు ఉన్న గిరిజనులు రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో సతమతమవుతున్నారు. ఎంతో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివద్ధి చెందినటువంటి 40 లక్షలు పై చిలుకు ఉన్నటువంటి బీసీ ఏ లో ఉన్నటువంటి బోయలను గిరిజన జాబితాలో చేరిస్తే ఆరు శాతం ఉన్నటువంటి రిజర్వేషన్ పొందే అవకాశాన్ని కోల్పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గిరిజన సంఘాలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ అధ్యక్షులు నవీన్ యానాది మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఈ నెల 11వ తేదీ నుండి 19 తేదీ వరకు దివిసీమ ఐక్య క్రిస్మస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని అక్షయ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాదివాడ వెంకటకృష్ణ(క్రిస్టియన్) పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో నిర్వహించిన పాస్టర్ల సమావేశంలో క్రిస్టియన్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన కోడూరులో, 12వ తేదీన నాగాయలంకలో, 14వ తేదీన మోపిదేవి, 15న అవనిగడ్డ, 18న చల్లపల్లి, 19వ తేదీన ఘంటసాలలో ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన ఉపదేశకులు పాస్టర్ కిరణ్ లాభాను, ప్రసాద్, విలియం కేరి, గుర్రం ఇస్మాయిల్, పాశం ప్రసాద్, తాతా సత్యమూర్తి పాల్గొన్నారు



సెమీ క్రిస్మస్ వేడుకలు పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాదివాడ వెంకటకృష్ణ, పాస్టర్లు

డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ విలేకరులతో మాట్లాడుతూ మొదటి మూడు ఫేజ్‌లలో కళాశాలలో వివిధ కారణాలవల్ల చార లేకపోయినా విద్యార్థులకు మరో అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించిందన్నారు. అందువల్ల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు. కళాశాలలో బిఏ, జనరల్, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్, బిఎస్సి ఆక్వా కల్చర్ గ్రూపులలో అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉందని చెప్పారు.

గన్నవరం ఎఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్ల నియామకం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చీఫ్ సెక్రటరీ చిరంజీవ చౌదరి నూతన కమిటీ ఎంపిక ఉత్తర్వులను సోమవారం విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్‌గా గన్నవరం నియోజకవర్గంలోని ప్రసాదం పాడుకు చెందిన రామిశెట్టి అంజనీకుమారి, వైస్ చైర్ పర్సన్‌గా గన్నవరం మండలం తెంపల్లికి చెందిన నాగనబోయిన బాల మధురశ్రీ ను నియామకం చేశారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, సభ్యులుగా బొకినాల కిరణ్ కుమార్, బాణావతి పింకీ, రాజులపాటి శివ నాగ మల్లేశ్వరి, షేక్ రహం తున్నీసా, తుమ్మల రమాదేవి, గుడిపూడి వెంకటలక్ష్మి, ఆవుటపల్లి రోజా రాణి, ధారా రాజారత్నం, పి మురళీకృష్ణ, జి.రాణి, బల్లా రంగారావు, ఎం శేఖర్, కైలే ఆదిలక్ష్మి, గన్నవరం సర్పంచి నిడమర్తి సౌజన్య ఉన్నారు. అదేవిధంగా మానికొండ పిఎసిఎస్ అధ్యక్షులు, గన్నవరం ఏడిఎ, జిల్లా వ్యవసాయ అధికారి సభ్యులుగా ఉంటారు. గతంలో ఏఎంసీ చైర్మన్ గా వీరవనేనిగూడెం గ్రామానికి చెందిన భూక్యమాదేవి పనిచేశారు. ఆమె పదవి కాలం ముగిసిన తర్వాత ఏడాది కాలం ఏఎంసీ పదవి ఖాళీగా ఉంది. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రతిపాదన మేరకు నూతన కమిటీని ఎంపిక చేశారు.



చైర్మన్ అంజనీకుమారి



వైస్ చైర్మన్ మధురశ్రీ

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు



బంగారు పతకాలతో విద్యార్థులు

జేఎన్‌టి యూనివర్సిటీ కాకినాడ ఆధ్వర్యంలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ సూరంపాలెంలో నిర్వహించిన యూనివర్సిటీ అంతర్ కళాశాల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలో స్థానిక గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులకు బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే దీపక్ బాబు నాలుగో సంవత్సరం ఎలక్ట్రానిక్స్ విద్యార్థి జావెలిన్ త్రోలో, మరియు డిస్కస్ త్రోలో బంగారు పతకాలు సాధించారన్నారు. కే అనిత రెండో సంవత్సరం ఐటి విద్యార్థిని జావెలిన్ త్రోలో, డిస్కస్ త్రో విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిందన్నారు. వి గ్రేస్ విజయ రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని 800 మీటర్ల పరుగులో బంగారు పతకం, 400 మీటర్ల పరుగులో సిల్వర్ మెడల్ సాధించిందన్నారు. 4x400 మీటర్ల రిలే లో ఆర్ సంధ్యారాణి, ఎం నాగ శివ, వి గ్రేస్ విజయ, టీ నికిత కాంస్య పతకాలు సాధించారన్నారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం శివశంకర్, జి వెంకటేష్, డి పూజితలను యాజమాన్యం చైర్మన్ డాక్టర్ వి నాగేశ్వరరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వి సత్యనారాయణ, కో సెక్రెటరీ బి రామకృష్ణ, ప్రెసిడెంట్ వి సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి కోదండ రామారావు తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-చల్లపల్లి



శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ అండర్ – 17 విభా గంలో తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు క్రాంతి కళాశాల ప్రిన్సిపాల్ దుట్ట శివరామప్రసాద్ తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అండర్- 17 సాఫ్ట్ బాల్ విభాగంలో జిల్లా స్థాయి పోటీల్లో తమ కళాశాలకు చెందిన బొమ్మూ శ్రీధర్, ఉద్దగిరి రాజు సత్తాను చాటి జిల్లా స్థాయి విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఈటి కొడాలి ప్రేమ్ బాబు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది క్రీడా విద్యార్థులను అభినందించారు.

కృష్ణా వర్సిటీ, విజ్ఞాన్ మధ్య ఎంఒయు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలకు, గుంటూరుకు చెందిన విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల మధ్య పరిశోధన ఇతర విద్యా సంబంధ, ఫార్మా పరిశ్రమ అంశాలపై సహకారం అందించుకునే విధంగా ఎంఒయూ జరిగిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కే. బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ రెక్టార్ డి. సూర్య చంద్రరావు, యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రాంబాబు, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస బాబు తదితరులు పాల్గొన్నారు.



రాగూర్ గ్రంథాలయ అధికారిగా కొల్లూరు రమాదేవి

ప్రజాశక్తి - విజయవాడ : ఎంజి రోడ్డులోని రాగూర్ స్మారక గ్రంథాలయ అధికారిగా కొల్లూరు రమాదేవి బాధ్యతల స్వీకరించారు. గన్నవరం నుండి డిప్యూటేషన్‌పై వచ్చిన ఆమెను గ్రంథాలయ సిబ్బంది ఆమెను దుశ్శాలవ తో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేశారు.

సిపిఎం సీనియర్ నాయకులు చలపతిరావు మృతి



ప్రజాశక్తి - గన్నవరం : మండలంలోని ముస్తాబాద గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు అడుసుమిల్లి చలపతిరావు (75) సోమవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని కుమార్తె ఇంటి వద్ద అనారోగ్యం కారణంగా ఆయన మతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అత్యంత నిజాయితీపరునిగా ఆయన ప్రజల మన్ననలు చూరగొన్నారు. సిపిఎం ముస్తాబాద గ్రామ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ముస్తాబాద ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో పేదల సమస్యలపై జరిగిన పోరాటాలన్నింటిలోనూ చురుకైన పాత్ర పోషించారు. అంత్యక్రియలు మంగళవారం ఉదయం 9 గంటలకు ఇబ్రహీంపట్నంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

సిపిఎం జిల్లా, మండల, గ్రామ కమిటీల సంతాపం

చలపతిరావు మృతి పట్ల సిపిఎం కష్ణాజిల్లా, గన్నవరం మండల, ముస్తాబాద గ్రామ కమిటీలు సంతాపం తెలిపాయి. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశాయి. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మండల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు దాసి బాబూరావు, కైలే ఏసుదాసు తదితరులు సంతాపం తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

మృత్యు మలుపు

సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఎంతో ఉత్సాహంగా దీక్ష ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో అప్పటివరకూ తమతోపాటే ఉన్న నలుగురు అయ్యప్పలు ప్రాణాలు కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. దట్టంగా పట్టిన మంచే ప్రమాదానికి కారణమని క్షతగాత్రులు తెలిపారు. పొగమంచు కారణంగా రోడ్డు కనిపించకపోవడమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. వేమూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పన నష్టపరిహారం : మంత్రి జోగి రమేషణ్

బాపట్ల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ వాసులు నలుగురు మరణించడం పట్ల రాష్ట్ర మంత్రి జోగి రమేష్ విచారం వ్యక్తం చేశారు. అయ్యప్ప భక్తులంతా ఆయన సొంత నియోజకవర్గమైన పెడనకు చెందినవారు కావడంతో ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే ఆయన సంఘటనా ప్రాంతానికి వెళ్లారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను, పోలీసులను అడిగి తెలుసుకున్నారు. క్షతగ్రాతులు చికిత్స పొందుతున్న తెనాలి ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. మరణించిన వారి కటుంబ సభ్యులను ఓదార్చారు. క్షతగాత్రులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెనాలి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగ్రాతులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వెంటనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డితో మాట్లాడి మరణించిన నలుగురి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటన అత్యంత దురదష్టకరమన్నారు. మంత్రి వెంట ఎంఎల్ఎ అన్నాబత్తుని శివకుమార్, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి తదితరులున్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, మృతులు, క్షతగాత్రుల కుటుంబ నేపథ్యాన్ని బంధువుల ద్వారా తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

టీచర్ల కొరత కారణంగా చూపుతున్నారని విమర్శించారు. పని సర్దుబాటు ప్రక్రియ చేస్తున్నారన్నారు. దీంతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి ఉద్యమం సందర్భంలో జనవరిలో 30 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇస్తామని అధికారులు ప్రకటించారని గుర్తుచేశారు. ఇందుకుగాను ఉపాధ్యాయుల వద్ద సర్వీస్ సర్టిఫికెట్లు, సీనియారిటీ తదితర అన్ని పరిశీలించి వారి అంగీకారిక ఆప్షన్లు తీసుకున్నారని తెలిపారు. తదుపరి విద్యాశాఖ మంత్రి 10 వేల మందికి అని ఒకసారి, 3600 పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేస్తామని మరోసారి చెప్పారని గుర్తు చేశారు. ఇలా అధికారులు, మంత్రులు పొంతనలేని ప్రకటనలు చేస్తూ ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఏమి చెప్పారు ఇప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జీతాలు సకాలంలో ఇవ్వకుండా, పెండింగ్‌లో ఉన్న ఎపిజిఎల్ఐపిఎఫ్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, జిల్లా అధ్యక్షులు బి.కనకారావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కెవి.ఉమామహేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎన్.ప్రభాకర రావు సహాధ్యక్షులు ఎండి షావుకాతు హుస్సేన్, జిల్లా నాయకులు జె. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యాశాఖ ఎడికి వినతి పత్రం అందజేశారు. విజయవాడలో జరిగిన నిరసన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఇవో సి.వి.రేణుకకు వినతిపత్రం అందజేశారు.

ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

ఆవిష్కరించారు. అనంతరం గత మహాసభ నుంచి ఇప్పటి వరకు మరణించిన యూనియన్ నాయకులకు మహాసభ సంతాపం ప్రకటించి, రెండు నిమిషాలు ప్రతినిధులు మౌనంపాటించింది. పి శ్రీలక్ష్మి, పి.జ్యోతి అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో పలు పర్యాయాలు వినితిపత్రాలు అందజేసినా, ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. వీరికి అరకొర వేతనాలు వస్తున్నా...ఏదో పెద్ద పెద్ద ఉద్యోగాలన్నట్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయనీయకుండా వారికి కోత పెట్టడం సరికాదన్నారు. మస్టర్ విధానంలో ఫేస్ రీడింగ్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించరాదని, అదనపు పని భారం తగ్గించాలని కోరారు. మెడికల్ లీవులు, మెటర్నిటీ లీవులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్లు నిండి రిటైరైన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 12,13 తేదీల్లో విజయనగరంలో జరిగే ఆశా వర్కర్ల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సి హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 40 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, దీనివలన కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు వారికి అందకుండా పోతున్నాయన్నారు. వెట్టిచాకిరి చేసే పరిస్థితికి దిగజార్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా ఉద్యోగ, కార్మికవర్గం పెద్దఎత్తున పోరాటాలను కొనసాగించాలన్నారు. ఈనెల 15,16 తేదీల్లో జరిగే సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 11వ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం మహాసభ 25 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకుంది. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎ. కమల, అధ్యక్షులుగా పి. జ్యోతి, కోశాధికారిగా పి పి.శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఈ.కమల, ఈ.దుర్గా లక్ష్మి, జి.చంద్రకళ, ఉపాధ్యక్షులుగా, జి.నాగేశ్వరి, ఎ.కుమారి, కె.నాగమణి ఎన్నికయ్యారు. మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.విజయ కుమార్, సిఐటియు విజయవాడ తూర్పు నగర కార్యదర్శి కోటి బాబు, ఆశ వర్కర్స్ యూనియన్ కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పి.ధనశ్రీ తదితరులు మాట్లాడారు.

కొత్తగా గొల్లపూడి మున్సిపాలిటీ ?

ఎమ్మెల్సీ తలశీల రఘురామ్ ఇందుకు సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధిశాఖ ఆధీనంలో ఉన్న నాలుగు గ్రామ పంచాయతీలను మున్సిపల్ శాఖలో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు ఇప్పటికే మున్సిపల్‌శాఖకు పంపించినట్లు తెలిసింది. ప్రస్తుతం గొల్లపూడి, జక్కంపూడి (పాత పంచాయతీలు) పరిధిలో సుమారు లక్ష మంది జనాభా ఉండగా, 35 వేలపై చిలుకు ఓటర్లు ఉన్నారు. కొత్త ఓటర్ల నమోదు, ఇతర ప్రాంతాల నుంచి పచ్చిన ఓటర్లతో ఆ సంఖ్య సుమారు 50 వేలకు చేరుకుంటుందని అంచనా. రాష్ట్ర విభజన తర్వాత గొల్లపూడి ప్రాంతం వేగంగా అభివద్ధి చెందుతుండటంతో, అనేక మంది ఆ ప్రాంతంలో స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. మరోవైపు భౌగోళికంగా విజయవాడ రూరల్ మండలంలో ఉన్నప్పటికీ, అక్కంపూడి కాలనీ నిర్వహణను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చూస్తోంది. అయితే, నిధుల కొంత కారణంగా, కాలనీపై వీఎంసీ శీతకన్ను వేస్తోందనే విమర్శలు లేకపోలేదు. ఇదిలావుండగా, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ సూచనల మేరకు గొల్లపూడి కొత్త మున్సిపాలి ఏర్పాటు దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

ఏడాదిన్నరైనా ఎన్నకలు లేవు..

రెండేళ్ల క్రితమే గొల్లపూడి, జక్కంపూడి గ్రామ పంచాయతీలను విభజించి గొల్లపూడి, వైఎస్సార్ గ్రామ పంచాయతీ, రామరాజ్య నగర్, జక్కంపూడి పంచాయతీలను ఏర్పాటు చేశారు. విభజన జరిగిన నేపథ్యంలో వీటికి ఎన్నికలు జరగలేదు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగి ఏడాదిన్నర కావస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు జరగని పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కీలకమైన గొల్లపూడికి ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుకునే ఉద్దేశంతో వైసీపీ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ క్రమంలోనే కొత్తగా గొల్లపూడి మున్సిపాల్టీ ఏర్పాటు అంశం తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఆయా గ్రామాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు మాత్రం ఈ ప్రతిపాదనపై ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ప్రజాభి ప్రాయం తీసుకోకుండా మున్సిపాల్టీని ఏర్పాటు చేస్తే ఆందోళనకు దిగుతా మని హెచ్చరిస్తున్నారు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, గుడివాడ

ఓ.యస్.నెం. 123/2016

బిట్వీన్ :
సుంకర సీతామహాలక్ష్మి .... వాది
మరియు
తోట సత్యనారాయణ మరియు ఇతరులు ... ప్రతివాదులు

పై తెలిపిన 3వ ప్రతివాది వారి చిరునామా :
బొర్రా విజయశంకర్ అలియాస్ శంకరరావు, తండ్రి : లేటు సాంబశివరావు, నాగభూషణపురం, భరతమాత గుడి దగ్గర, పోలుకొండ పంచాయతీ, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

పై తెలిపిన 5వ ప్రతివాది వారి చిరునామా :
బొర్రా రాంప్రసాద్, తండ్రి : కోటేశ్వరరావు, నాగభూషణపురం, భరతమాత గుడి దగ్గర, పోలుకొండ పంచాయతీ, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

పై తెలిపిన 6వ ప్రతివాది వారి చిరునామా :
బొర్రా శ్రీనివాసరావు, తండ్రి : నరసింహారావు, నాగభూషణపురం, భరతమాత గుడి దగ్గర, పోలుకొండ పంచాయతీ, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

పై తెలిపిన 7వ ప్రతివాది వారి చిరునామా :
వల్లభనేని విజయలక్ష్మి అలియాస్ విజయకుమారి, తండ్రి చలపతిరావు, నాగభూషణపురం, భరతమాత గుడి దగ్గర, పోలుకొండ పంచాయతీ, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో వాది తనకు 1 నుండి 10వ ప్రతివాదులు అయిన మీ నుండి రావలసిన ఖాతా బాకీ రూ.9,33,333/- (అక్షరాల తొమ్మి లక్షల ముప్పది మూడువేల మూడు వందల ముప్పది మూడు రూపాయలు), వడ్డీ మరియు కోర్టు ఖర్చులు వగైరాలు రాబట్టుకునేందుకు దావాను దాఖలు చేసియున్నారు. కావున మీకు అనగా 3,5,6,7 ప్రతివాదులకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను, సమన్లు తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున, ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది. 07-12-2022వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ హాజరయి మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డరు)
వాయిదాతేది: 07-12-2022

జొన్నలగడ్డ బాలకృష్ణశాస్త్రి,
న్యాయవాది, గుడివాడ.
సెల్ : 78930 50666

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation

తిరువూరు శాఖ,
డి.నెం.7-81, డి.ఎల్.యన్. టవర్స్, జైభవి రోడ్డు, నదీమి తిరువూరు, తిరువూరు, యన్.టి.ఆర్.జిల్లా-521235.
ఫోన్: 08673-252044.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : **1)** శ్రీ పలగాని వెంకటేశ్వరరావు (ఋణగ్రహీత), తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 3-4, బందులదొడ్డి బజార్, విస్సన్నపేట, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521215. **2)** శ్రీ గంజినబోయిన వెంకటేశ్వరరావు (హామీదారు), తండ్రి: లక్ష్మీ నారాయణ, ద్వారకా నగర్, విస్సన్నపేట, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521215. **3)** శ్రీ. పెనుగొండ రామచంద్రరావు (హామీదారు), తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 3-120, రమణక్కపేట, ముసునూరు మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521213.

ఋణ స్వభావం	మొత్తము (రూ.) లక్షలలో	తేది. 02-11-2022 నాటకి బకాయి మొత్తము (రూ.)
Housing loan 620706650000030	3,50,000.00	2,34,398.53 పై
Ashiyana Personal loan 62070659000036	4,69,000.00	4,79,298.41 పై

డిమాండ్ నోటిసు తేది. 10-11-2022

స్థిరాస్తి వివరము: విసన్నపేట మండలం, విసన్నపేట, ఆర్.యస్.నెం. 390/5, డి.నెం.3-3లో 1014.40 చ.గ.ల ఇంటి స్థలం మరియు అందు గల పూరిల్లు ఈ దిగువ హద్దులలో **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** పలగాని వెంకటేశ్వరరావు మరియు జగపతి గార్ల స్థలం, **పడమర:** కరంగుల అచ్చయ్య స్థలం, **ఉత్తరం:** పలగాని నాగేశ్వరరావు గారి స్థలం.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు తిరువూరు శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్ధక ఆస్తిగా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **తిరువూరు శాఖ** వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్ధక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహా ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన అస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెట్స్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్య వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 10-11-2022
ప్రదేశం : తిరువూరు

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తానా ఆధ్వర్యంలో సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు రాష్ట్రాల ప్రజలకు అమెరికాలోని తానా ద్వారా అందించే ఆదరణ కార్యక్రమాలకుగాను ప్రతి రూపాయి సద్వినియోగం చేస్తామని ఆ సంస్థ మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశంకర్, తానా ట్రస్టీ రవి సామినేనిలు తెలిపారు. సోమవారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని పాత ఎడ్ల లంక బాలికలు 25 మందికి సైకిల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ ఆదరణ కార్యక్రమం ద్వారా కంటి క్యాన్సర్ వైద్య పరీక్షలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు,ల్యాప్‌టాప్‌లు సైకిళ్ళు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం 500 సైకిళ్లు పేద విద్యార్థులకు అందించామన్నారు. సభకు అధ్యక్షత వహించిన బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కష్ణానది గర్భంలో ఉన్న పాత ఎడ్ల లంక గ్రామంలోని విద్యార్థినిలు నది దాటుకుని అవనిగడ్డకు మూడు కిలోమీటర్ల దూరం నానాఅవస్థలు పడి పాఠశాలకు వస్తున్నారని చెప్పగానే 25 మంది బాలికలకు సైకిళ్ళు అందించినందుకు తానా ఫౌండేషన్ సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు. తానా కాబోయే అధ్యక్షులు శ్రుంగవరపు నిరంజన్ నైనుపాటి విశ్వనాథ్ తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని కిలారు ముద్దుకష్ణ చావ లక్ష్మీనారాయణ అశోక్ కుమార్ బానోతు వేమూరి శ్యామ్ పాత ఎడ్ల లంక సర్పంచ్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు


సైకిళ్ళు అందజేస్తున్న తానా బృందం, బుద్ధ ప్రసాద్

జనసేన నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : రానున్న ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా జనసైనికులంతా కలిసికట్టుగా పనిచేయాలని కష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం కోడూరు మండల జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని రామకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ విధానాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకుని వెళ్లాలని తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు, జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ , పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగల వెంకటేశ్వరరావు, ఉల్లి శేషగిరిరావు ,అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి మండల అధ్యక్షులు గుడివాక శేషు బాబు, చింతా వెంకటేశ్వరరావు, చూడగం విమల్ కష్ణ, తోట సోమశేఖర రావు పాల్గొన్నారు.

ఘంటసాల శతక పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి సందర్భంగా స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో భారతీ సమితి ఆధ్వర్యంలో త్రిభాషా కవి, శతాధిక గ్రంథకర్త హెచ్.ఆర్ చంద్రం రాసిన ఘంటసాల శతక అనే పస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తక ఆవిష్కరణ సభకు అధ్యక్షులుగా భారతీ సమితి అధ్యక్షులు డాక్టర్ కొడాలి సోమసుందర్ వ్యవహరించారు. గౌరవ సలహాదారులు కె.ఎస్ అప్పారావు ఆవిష్కరిచారు. ఈకార్యక్రమంలో మాజీ ఉద్యోగి ఎం.వి.జి అంజేయులు, సమితి ఉపాధ్యక్షులు డి.ఆర్ ప్రసాద్, సమితి కార్యదర్శి డా॥బండారు శ్యామ్‌కుమార్ సభ్యులు జన్ను చిరంజీవిరావు, మోకా మాధవరావు, ఎం.సాయి చంద్, చోడవరపు రూప, ఘంటసాల అభిమానులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ పమిడిముక్కల సెంటర్‌లో కౌలు రైతు సంఘం అధ్యక్షులు శివ నాగేంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శివనాగేంద్ర మాట్లాడుతూ పది రోజులైనా రోడ్డు పక్కన ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని అన్నారు. హమాలీల ఛార్జీలు పెంచాలని, లారీ ఎగుమతి దిగుమతి చార్జీలను ప్రభుత్వ భరించాలని కోరారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి లింగమనేని రామారావు, రాజులపాటి రామాంజనేయులు, మైనేని నరేంద్ర, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, పమిడిముక్కల ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు సమస్య తెలుపుతున్న నాయకులు

ప్రజలపై భారాలు మోపడం తగదు : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : పేద, మధ్య తరగతులకు చెందిన ప్రజలకు జగన్ ప్రభుత్వం కరెంటు, ఇంటి పన్నులు ఇష్టానుసారంగా పెంచడమే కాకుండా చెత్త కూడ పన్ను వేస్తున్న ఈ ప్రభుత్వనికి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం 13వ వార్డులోని నాగన్న చేరువు వద్ద నుండి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని అ వార్డు టిడిపి పెద్దల అధ్వర్యంలో నిర్వహించి వార్డు సమస్యలను రావి అడిగి తెలసుకున్నారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో నిత్యవసరవస్తువలు ధరలు ఆకాశాన్ని అంటుతున్న జగన్ ప్రభుత్వం తగ్గించే ప్రయాత్నం చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కనకబరం, కంచర్ల సుధాకర్, షేక్ జానీషరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో యూనిట్ ఇంచార్జ్ మేడేపల్లి సురేష్ సహకారంతో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్సీ, గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చుల అర్జునుడు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడున్నర ఏళ్ళలో ప్రజా సమస్యల పరిష్కారంలో జగన్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండలం ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు పాలడుగు మల్లికార్జునరావు, గరిమెళ్ళ కష్ణ అర్జున్ రావు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు మేడేపల్లి రమ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొసరాజు సాయిరాం పాల్గొన్నారు

బిసిల సమస్యలు పరిష్కరించాలని వినతి


మచిలీపట్నంలో వినతిపత్రం అందిస్తున్న కొనకళ్ల, తదితరులు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్రంలోని బీసీలపై జరుగుతున్నా అన్యాయాలకు నిరసనగా టిడిపి నాయకులు మచిలీపట్నం బస్సు స్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం పాదయాత్రగా వెళ్లి మచిలీపట్నం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మూడున్నరేళ్ల వైసిపి పాలనలో ఎంతమంది బీసీలకు స్వయం ఉపాధి రుణాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గొర్రెపాటి గోపీచంద్, మండల అధ్యక్షులు కాగిత, బత్తిన దాస్, గోపు సత్యనారాయణ, లంకే శేషగిరి రావు, తలారి సోమశేఖర్, హరికష్ణ, రాయపూడి చిన్న, కొడాలి మోషే, ఊకంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో బీసీలు తీవ్రంగా అన్యాయానికి గురయ్యారనీ పేర్కొంటూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ రామకష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యసం చిట్టిబాబు, బం డే రాఘవ, అవనిగడ్డ ప్రకాశం లుక్కా శ్రీనివాసరావు, బర్మా శ్రీనివాసరావు, చెన్ను బాబురావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాల మండల టీడీపీ నేతలు, బీసీ నేతల తహశీల్దార్ బి.రామానాయక్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు జగ్గారపు నాగేశ్వరరావు, బెల్లంకొండ అమలేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, కష్ణ మిల్క్ యూనియన్ జిల్లా డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, ఘంటసాల ఉపసర్పంచ్ అయినపూడి భానుప్రకాష్, పిఎసిఎస్ మాజీ చైర్ పర్సన్ బండి పరాత్పరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** వైసీపీ ప్రభుత్వంలో గత మూడున్నర సంవత్సరాలుగా బీసీలకు తీరని అన్యాయం జరిగిందనీ జనాభాలో 5 శాతం పైగా ఉన్న బీసీలకు ప్రత్యేకించి ఒరిగిందేమీ లేదని కోడూరు మండల టీడీపీ నేతలు, బీసీ సంఘాల ప్రతినిధులు విమర్శించారు. బీసీల సమస్యలు పరిష్కరించా లని సోమవారం కోడూరు మండల తహశీల్దార్ ఎస్కె లతీఫ్ పాషాకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసి, కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా సబ్ ప్లాన్ నిధులు మళ్లించి బీసీలను మోసం చేసారని మండిపడ్డారు. కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కాగిత రామారావు, ఉప్పాల కోటేశ్వరరావు,బడే గాంధీ, బెల్లంకొండ కుర్మా కోటేశ్వరరావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైబడి ఉన్న వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుందనీ, ఏ విధమైన షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగిం చాలని తదితర అంశాలపై పెదపారుపూడి ఎమ్మార్వో నాగభూషణంకు టిడిపి శ్రేణులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో మండల సెక్రెటరీ మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, దానబోయిన వెంకటనారాయణ, సురేష్, సాయల వాసు, మసిముక్కు గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

రీ ఓపెన్ అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : స్పందనలో వచ్చిన అర్జీలు సరిగా పరిష్కరించకపోతే రీఓపెన్ అయ్యే అవకాశం ఉందని, కాబట్టి రీఓపెన్‌కు అవకాశం లేకుండా సరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, జెసి. డా. అపరాజిత సింగ్ స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో తగిన విచారణ నిర్వహించి పరిష్కరించాలన్నారు. సరిగా చూడకుండా సమస్య సమగ్రంగా పరిశీలించకుండా అర్జీదారులను ఆఫీసుల చుట్టూ తిప్పవద్దన్నారు. స్పందన రీఓపెన్ కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సరిగా పరిష్కరించకపోతే రీ ఓపెన్ అవుతాయని అలా జరగడానికి వీలు లేదని, దీనిపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని, రీఓపెన్ అయిన ప్రతి కేసు గురించి వివరణ ఇవ్వాలన్నారు. ప్రతి బుధవారం స్పందన, గ్రామదర్శిని కార్యక్రమంపై సమీక్షిస్తామన్నారు. రెవెన్యూకు సంబంధించి రీఓపెన్ అర్జీలపై తహసీల్దారుకు శిక్షణ ఇవ్వాలని డిఆర్వోకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపర జిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ ఐ.కిషోర్, డిపిఓ నాగేశ్వరనాయక్, డ్వామా పిడి జి.వి. సూర్యనారాయణ. డిఆర్డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్. డిఎల్డీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : మంత్రి

ప్రజాశక్తి-పెడన : రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం యుద్ధ ప్రాతిపదికన మొదలుపెట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలుపై అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెడన నియోజవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో అవసరమైన చోట సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల నుంచి ఆదనపు సిబ్బందిని నియమించి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని చేయాలన్నారు. ప్రస్తుతం అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయని, వర్షాలు కురియక ముందే, తడిచిన ధాన్యం ఇంకా పూర్తిగా పాడవక ముందే వాటి కొనుగోలుకు అధికారులు ముందస్తు చర్యలు చేపటాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం ఆర్డీఓ కిషోర్, సివిల్ సప్లైస్ డిఎం శ్రీధర్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మనోహర్, పౌర సరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిధిలోని డోకిపర్రు గ్రామంలోని మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కష్ణారెడ్డి, సుధా దంపతులు, నిర్వాహకులు పీ వీరా రెడ్డి, విజయ లక్ష్మి , కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. తొలిరోజు పూజల్లో విజయలక్ష్మి పాల్గొన్నారు. ఉత్సవాల ప్రారంభ సూచకంగా ఆలయంలోని ఉత్సవ మూర్తులకు వేద పండితులు విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రాధాన్యతను వేద పండితులు వివరించారు. ఉత్సవాల తోలి రోజు స్నపన తిరుమంజనం, సేనాధిపతి ఉత్సవం, అంకురారోపణ, వాహనం (తిరుచ్చి), పల్లకీ సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అక్రమ బుసక రవాణా అరికట్టాలి : టిడిపి

ప్రజాశక్తి ఘంటసాల : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజలకు అందుబాటులో శ్రీకాకుళం వద్ద ఇసుక రీచ్ ను ఏర్పాటు చేయగా, అక్కడి నుంచి అక్రమంగా బుసక రవాణా సాగిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) సోమవారం తెలిపారు. ఇసుక రీచ్ ద్వారా టిప్పర్లతో ప్రజా అవసరాలకు ఇసుక తరలిస్తున్నప్పటికీ ఇదే క్రమంలో బుసకను సైతం తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. బుసక రవాణా ద్వారా లక్షలాది రూపాయల వ్యాపారం చేస్తున్నప్పటికీ అధికారులు మౌనం వహిస్తున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న



విజయవాడ ధర్నా చౌక్ వద్ద...



తిరువూరులో...

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల నిరుద్యోగులు పలు రూపాల్లో నష్టపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న హెచ్చరించారు. పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల అభ్యర్థుల వయస్సు ఐదు సంవత్సరాలు పెంచడంతో పాటు ప్రాథమిక పరీక్ష కాల వ్యవధి 90 రోజులకు పెంచాలని కోరుతూ స్థానిక ధర్నా చౌక్‌లో సోమవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రామన్న మాట్లాడుతూ నిరుద్యోగులను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దగా చేస్తున్నాయని ధ్వజమెత్తారు. వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టులను ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడంతో, ఉన్నత చదువులు చదువుకున్న యువతీ యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోవాల్సి వస్తోందన్నారు. 2018 తరువాత 6,511 పోలీసు పోస్టుల భర్తీకి ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్ల తర్వాత 25 వేల ఖాళీ పోస్టులు ఒక్క పోలీసు శాఖలోనే ఉన్నాయన్నారు. జాబ్‌లు లేని జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం, ఇప్పుడు మరోమారు నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిందని విమర్శించారు. కనీసం 15వేల పోస్టులైనా విడుదల చేస్తారని ఆశపడ్డ నిరుద్యోగులకు చివరకు నిరాశే మిగిలిందన్నారు. దీనికి తోడు గత ఐదేళ్లుగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో అభ్యర్థుల వయో పరిమితి దాటిపోయిందన్నారు. నోటిఫికేషన్‌లో కానిస్టేబుల్‌కు 24, ఎస్సై 27 సంవత్సరాల వయోపరిమితి ఇచ్చారని, దీని వల్ల ఇన్ని రోజుల పాటు సన్నద్ధమైన మూడు లక్షల మంది అభ్యర్థులు అర్హత కోల్పోయారని మండిపడ్డారు. ప్రభుత్వం చేసిన తప్పిదం వలన నిరుద్యోగులు బలి కావాల్సి వస్తోందని విమర్శించారు. ఫైర్, జైల్ వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పుప్పాల కష్ణ, సెంట్రల్ సిటీ కార్యదర్శి షేక్ నిజాముద్దీన్, నగర నాయకులు శివ, నోహిత్ కష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో సోమవారం ధర్నా చేసి ఆర్డీవో ప్రసన్నలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ వయో పరిమితి, పరీక్ష కాలవ్యవధి తక్కువగా ఉండడంతో ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ ఆర్డీవో రవీంద్రరావుకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి జుక్కులూరి రవి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్, నాయకులు హసేన్, జాన్ సైదా, లెనిన్ పాల్గొన్నారు.



హెల్త్ వర్సిటీ కబడ్డీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఈ నెల 7 నుండి 10వ తేదీ వరకు బెంగుళూరులోని బెంగుళూరు సిటీ యూనివర్శిటీలో జరుగనున్న సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల కబడ్డీ పోటీలలో పాల్గొనే డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టును ఎంపికచేసినట్లు వర్శిటీ స్పోర్ట్సు బోర్డు సెక్రటరీ డాక్టర్ ఇ.త్రిమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈజట్టుకు మేనేజర్‌గా బీమవరం విష్ణు డెంటల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.బి.ఎస్. కుమార్ రాజు వ్యవహరిస్తారన్నారు. కోచ్‌గా రాజమండ్రి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డి.వి.వి.ఎస్. శ్రీనివాసరావు వ్యవహరిస్తారని తెలిపారు. **జట్టు సభ్యులు:** ఎం.శ్రీహరి, వై.వీరహరిప్రసాద్ రెడ్డి, ఎస్.అనిల్‌కుమార్, సి.హెచ్. వెంకట ఉమా చందు, డి.లాల అమరనాథ్, ఎం.సాయి అఖిల్ (జిఎస్ఎల్ డెంటల్ కళాశాల – రాజమండ్రి), కె.పెద్దరామయ్య, ఎం.శ్రీకాంత్ (ఎన్ఆర్ఐ నర్సింగ్ కళాశాల – చినకాకాని), పి.జాయ్‌దిన్, ఇ.జ్యోతి ప్రసాద్ జయరామ్ (రంగరాయ మెడికల్ కళాశాల – కాకినాడ), సిహెచ్.మౌలాలి (విఎపిఎంఎస్ కళాశాల – విశాఖపట్నం), పి.సత్య శేషరావు (అనిల్ నీరుకొండ ఎంఎల్‌టి కళాశాల – విశాఖపట్నం) ఎంపికయ్యారు.

నోటి సంరక్షణకు ప్రాధాన్యతనివ్వాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నోటి సంరక్షణ పట్ల అవగాహన కలిగిచేందుకు కోల్గేట్ సంస్థ పలు ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తుందని కోల్గేట్ సంస్థ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అరవింద్ చింతామణి ఒక (పకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ నోటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉందని తెలిపారు. కోల్గేట్ మాక్స్‌ఫ్రెష్ పేరుతో నోటి సంరక్షణకు సరికొత్త పేస్టును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలియచేశారు. టూత్‌పేస్టు శుభ్రపరచే సామర్థ్యానికే కాకుండా వెదురు బొగ్గుతో పాటుగా పుదినా సారంతో తాజాదనం కూడా కలిసిఉంటుందని పేర్కొన్నారు. ఇది నోటిని తాజాగా ఉంచడంలో, ఆవ్యక్తి శక్తివంతంగా భావించడానికి సహాయపడే తాజాదనపు బ్లాస్ట్‌ను కలిగిఉంటుందని తెలిపారు.

కృష్ణా వర్సిటీ అంతర్ విశ్వవిద్యాలయాల బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని మేరిస్ స్టెల్లా కళాశాలలో కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాలల బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. పోటీలను డిఎస్‌పి కె.ఎస్.ఎస్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక, సామాజిక అంశాలపై కూడా అవగాహన ఉండాలన్నారు. మేరిస్ స్టెల్లా కళాశాల బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలను నిర్వహించి ఎంతో మంది మంచి క్రీడాకారులను తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జసింతా క్వాడ్రస్, హేమచంద్ర పాల్గొన్నారు.



ఉచిత కంటి పరీక్షలు



ప్రజాశక్తి-నందిగామ పట్టణంలోని 16వ వార్డులో శంకర నేత్ర చికిత్సాలయం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని వైసిపి నాయకులు అచ్చి చిన్నబాబు ప్రారంభించారు. సుమారు వంద మంది కంటి పరీక్షలు చేయించుకోగా 38 మందికి వారం రోజుల్లో ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ నూతన ప్రాజెక్టులు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఇంటిగ్రేటెడ్ రియల్ ఎస్టేట్ సంస్థలలో ఒకటైన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్ ప్రయివేట్ లిమిటెడ్ నాలుగునూతన ప్రాజెక్టులను ప్రారంభించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎస్.రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రు. 800 కోట్ల రూపాయలతో నూతన ప్రాజెక్టులను హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాలలో ప్రారంభించనున్నామని తెలిపారు. అపర్ణ సైబర్ స్టార్, అపర్ణ సైబర్ షైన్, అపర్ణ సైబర్ ఆన్, అపర్ణ సైబర్ హైట్స్ పేర్లతో 15 ఎకరాల స్థలంలో ఇవి రానున్నాయని తెలిపారు. అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ఈఆర్థిక సంవత్సరంలో విజయవంతంగా ఏడు రెసిడెన్షియల్ ప్రాజెక్టులను ప్రారంభించినట్లయిందని తెలిపారు.

యుజిడి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-విజయవాడ

అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు అన్నారు. సింగ్‌నగర్ 63వ డివిజన్ ఉడా కాలనీలో రూ.19.80 లక్షల నిధులతో యుజిడి పైపు లైన్ పనులకు డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజాతో కలిసి సోమవారం ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావసరాలను తీర్చడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. 63వ డివిజన్లో రూ.2.46 కోట్ల అభివద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రామకష్ణ, ఏఈ అరుణ్ కుమార్, నాయకులు మోదుగుల గణేష్, పసుపులేటి యేసు తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా విద్యుత్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలకు శ్రీకారం చుడుతుందని స్థానిక ఎమ్మెల్యే, ఏపీ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు అన్నారు. అజిత్ సింగ్ నగర్లో రూ. 32 లక్షల వ్యయంతో చేపట్టిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎపిసిపిడిసిఎల్) డీ-4 కార్యాలయ భవన నిర్మాణానికి నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజాతో కలిసి సోమవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీ టి.రవిచంద్ర, ఏఈలు డి.కిరణ్‌కుమార్, సతీష్, నాగేశ్వరరావు, రామలింగేశ్వరరావు, జె.ఎ.ఓ సుధాకర్, ఏడీ(సివిల్) థారా సింగ్, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానా, నాయకులు అవుతు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న సత్యహరిశ్చంద్ర నాటకం

ప్రజాశక్తి-నందిగామ

బళ్లారి రాఘవా కళాసమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘంటశాల జయంతి సందర్భంగా నందిగామ ఎన్ఎస్పి కార్యాలయం వద్ద నిర్వహించిన సత్య హరిశ్చంద్ర నాటకం ప్రేక్షలను విశేషంగా ఆకట్టుకుంది. బళ్ళారి రాఘవా కళాసమితి అధ్యక్షులు బొబ్బిళ్ళపాటి గోపాల కష్ణ సాయి మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పెండింగ్లో ఉన్న కళాకారుల పెన్షన్స్ సకాలంలో అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామలో కళాకారులకు కళాభవనం ఏర్పాటు చేయాలని కోరారు. సత్య హరిశ్చంద్రుడుగా కస్తాల దుర్గ రావు, సత్యకీర్తిగా అరిగెల వజ్ర కుమార్, మాణిక్యాలరావు, పాపోలు వెంకటేశ్వరరావు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

వైయస్ఆర్‌సిపి బిసి నాయకుల సమన్వయంతో సోమవారం వైయస్ఆర్‌సిపి జయహెూ బిసి మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరంకి పద్మావతి, లంకె దేవకుమారి, లంకె గోవిందరాజులు, గుంజా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర లహరి షోరూం ప్రారంభం



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడ నగరం అంటే ఎంతో ఇష్టమని, నగరానికి చాలాసార్లు వచ్చానని నగర ప్రజల ఆదరణ మరువలేనిదని హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ అన్నారు. మొగల్‌రాజపురంలోని పివిపి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన వస్త్ర లహరి షోరూమ్‌ను సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేటితరం ఫ్యాన్సీ డ్రస్‌లపైనే ఎక్కువగా మక్కువచూపుతున్నారని అన్నారు. సాంప్రదాయ పద్ధతిలో చీరలు కడితే అందంగా ఉంటారని ఆమె సూచించారు. వస్త్ర లహరి షోరూమ్‌లో అందరికీ అందుబాటు ధరల్లో వివిధ రకాల చీరలు అందుబాటులో ఉన్నాయని ఈఅవకాశాన్ని మహిళామణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షోరూమ్ నిర్వాహకులు సుధాకర్ మాట్లాడుతూ తమ షోరూమ్ ప్రత్యేకంగా పట్టు చీరలకు ప్రత్యేకత ఉందన్నారు. సొంత మగ్గాలతో నేయించిన గద్వాల్ పోచంపల్లి, ధర్మవరం, ఆరని కంటి పట్టు చీరలు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రంలో షోరూమ్ ప్రతినిధులు శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.